క్లుప్తంగా

వెలుతురు లేక ఇబ్బంది పడ్డ ఓటర్లు

అశ్వాపురం: మండల కేంద్రంలో అశ్వాపురం ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌లో ఒకటవ నంబర్ గదిలో వెలుతూరు సరిగా లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. ఓటు వేసి బయటకు వచ్చిన ఓటర్లు వెలుతూరు సరిగా లేదని చీకటిగా ఉందని తగిన వెలుతూరు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మణుగూరుటౌన్: మండలంలోని అశోక్‌నగర్ ప్రధాన రహదారిపై సోమవారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాల య్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. అశోక్ నగర్ ప్రాంతంలో ఖమ్మంతోగు ప్రాంతానికి చెందిన ఇద్దరు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా, ఎదురుగా మరో వ్యక్తి మోటార్‌సైకిల్‌పై రావడంతో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా ఒకరికి భద్రాచలం ఆస్పత్రికి తరలించి, మిగిలిన ఇద్దరికి మణుగూరులో చికిత్స చేయిస్తున్నారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని గుంపెన ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద మంగళవారం 60 శాతం రాయితీ పై రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి అనూష సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జీలుగులు కావల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకురావాలని కోరారు.

జయప్రదం చేయాలి

అశ్వారావుపేటరూరల్: కార్మిక ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ పోరాట నాయకుడు పర్సా సత్యనారాయణ శతజయంతి సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. సోమవారం అశ్వారావుపేటలోని హమాలీ అడ్డా, జీపీ పంచాయతీ ఆఫీస్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 31, జూన్ 1వ తేదీన కొత్తగూడెంలో పర్సా శతజయంతి సభను, అలాగే సమకాలీన రాజకీయ ఆర్థిక అంశాలపై స్మారక సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు కార్మికులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు కె నరసింహారావు, టి రాంబాబు, రమేష్, బుజ్జమ్మ, సీత పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పరామర్శ

దమ్మపేట: మండలంలోని అంకంపాలెం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పెనుబల్లి ఆదెమ్మ చిత్రపటానికి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం పూలతో నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వడ్లగూడెం గ్రామంలో పలు శుభకార్యాలకు హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే చెట్టు.. రెండు రంగులు


నాడు ఎర్రని రంగులో చెట్టు ఆకులు(ఫైల్)

అశ్వారావుపేటరూరల్: ఈ ఫొటోల్లో కనిపిస్తున్నవి రెండు వేరువేరు వృక్షాలు కావు. ఒకే వృక్షం రెండు వేరు వేరు సందర్భాల్లో వేరువేరు రంగులతో కనిపిస్తోంది. నెలల వ్యవధిలోనే ఇలా ఒకే చెట్టు రెండు రంగుల్లోకి మారడంతో ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ చెట్టు మార్చి చివరి వారంలో కొత్త చిగురుతో ఆకులన్నీ ఎర్రటి రంగులో వచ్చాయి. తాజాగా ఇదే చెట్టు ఆకులన్నీ ముదిరిపోవడంతో ఆకుపచ్చ రంగులోకి మారాయి. కాలం మారడంతో ఈ చెట్టు ఆకుల రంగులు కూడా మారి చూపరులను కనువిందు చేస్తోంది. ఈ దృశ్యాలను 'సాక్షి' కెమెరాలో బంధించింది.


తాజాగా ఆకుపచ్చని రంగులతో..


దుమ్ముగూడెం: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వెంకట్రావు, డీసీసీ అధ్యక్షుడు వీరయ్య


దమ్మపేటలో ఓటర్ల క్యూ..


దుమ్ముగూడెం: ఓటు హక్కు వినియోగించుకున్న దంపతులు


కరకగూడెంలో చంటి పాపతో వచ్చి ఓటేసిన మహిళా గ్రాడ్యుయేట్


కరకగూడెం: పినపాకలో ఓటర్లను తనిఖీ చేస్తున్న పోలీసులు


బూర్గంపాడు: ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు


ములకలపల్లి: ఓటేసిన ఉత్సాహంలో యువత


ములకలపల్లి: పోలింగ్‌కేంద్రం వద్ద బారులు దీరిన ఓటర్లు


కరకగూడెంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు లైన్‌లో ఉన్న పట్టభద్రులు


చంద్రుగొండ: కాంగ్రెస్‌పార్టీ శిబిరంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


దమ్మపేటలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ రవీంద్రనాథ్ రెడ్డి


అశ్వాపురం పోలింగ్ కేంద్రం వద్ద ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ నాయకులు


చంద్రుగొండ: పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్న ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌కుమార్ సింగ్


అన్నపురెడ్డిపల్లి: ఓటు హక్కు వినియోగించుకునేందుకు లైన్‌లో పట్టభద్రులు..


మణుగూరురూరల్: భద్రత చర్యలపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎస్పీ రవీందర్ రెడ్డి


అశ్వారావుపేటరూరల్: ఓటర్లు లేక వెలవెలబోయిన 267 పోలింగ్ కేంద్రం

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

అశ్వారావుపేట నియోజకవర్గంలో..

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గంలో వరంగల్-నలగొండ-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా జరిగింది. నియోజవకర్గంలో 77 శాతం పోలింగ్ నమోదు కాగా, అశ్వారావుపేట మండలంలో 76.28 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఉయదం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. అశ్వారావుపేట మండలంలో మొత్తం 1263 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పోలింగ్ కేంద్రం నంబరు(266)లో మొత్తం 620మంది ఓటర్లు ఉండగా 486 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, మరో పోలింగ్ కేంద్రం నంబరు (267)లో మొత్తం 643 ఓట్లు ఉండగా 447 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎస్‌ఐ శ్రీరాముల శ్రీను పర్యవేక్షించారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం 8 గంటల నుంచి బారులు తీరారు. పోలింగ్ సరళిని ట్రైనీ ఐపీఎస్ అధికారి విక్రాంత్ కుమార్‌సింగ్, కొత్తగూడెం ఆర్డీఓ మధు పరిశీలించారు. పోలింగ్ వివరాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,మాజీ ఎమ్మెల్యే తాటి తాము పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నారు. మండలంలో 639 ఓట్లకు గాను 448 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 70.10 పోలింగ్ శాతం నమోదైంది. పోలింగ్‌కు తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

దమ్మపేట: మండల కేంద్రం, దమ్మపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేటలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం పోలింగ్ సరళి మందకొడిగా జరుగగా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు అధిక సంఖ్యలో పోలింగ్ స్టేషన్ల వద్దకు చేరుకున్నారు. పోలింగ్ స్టేషన్‌కు ఒక్కసారిగా ఓటర్లు అధిక సంఖ్యలో పోటెత్తడంతో, బూత్‌ల్లో అదనపు ఓటింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళి, ఎన్నికల ప్రక్రియను తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షించారు. మండల పరిధిలో మొత్తం 1652 మంది ఓటర్లు ఉండగా 71.49 శాతం ఓటింగ్‌తో 1181 ఓట్లు పోల్ అయ్యాయి.

ములకలపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ములకలపల్లి మండలంలో 66.87 శాతం ఓటింగ్ నమోదైంది. మండలవ్యాప్తంగా 806 మంది ఓటర్లు ఉండగా, 539 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 343 మంది పురుషులు, 196 మంది మహిళలు ఉన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో ఉదయం వేళ మందకొడిగా మొదలైన ఓటింగ్ మధ్యాహ్నానికి ఊపందుకుంది. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎస్సై రాజమౌళి నిరంతర పర్యవేక్షణ చేశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వేర్వేరుగా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో మొత్తం పట్టభద్రుల ఓట్లు 789 ఉండగా అందులో 554 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ట్రైనీ ఐపీఎస్ అధికారి విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించి ఓటర్లతో మాట్లాడారు. ఎన్నికల జోనల్ అధికారి బయ్యారపు అశోక్ పోలింగ్‌కేంద్రంలో సదుపాయాలు కల్పించారు. పోలింగ్ కేంద్రానికి సమీపంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పోలింగ్ పరిశీలనకు వచ్చారు. పార్టీ శ్రేణులతోను కొద్దిసేపు మాట్లాడారు. ఇదేక్రమంలో వచ్చిన మాజీ ఎమ్మెల్యే తాటి సైతం బీఆర్‌ఎస్ శిబిరాన్ని సందర్శించిన అనంతరం కాంగ్రెస్ శిబిరాన్ని సందర్శించి నాయకులను, కార్యకర్తలను పలకరించడం విశేషం.

భద్రాచలం నియోజకవర్గంలో..

చర్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 228వ నంబర్ పోలింగ్ కేంద్రంలో 1122 మంది (647 మంది పురుషులు, 475 మంది మహిళలు) పట్టభద్రులైన ఓటర్లకు గానూ 803 (460 మంది పురుషులు, 343 మంది మహిళలు) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 71,57 శాతంగా పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 8 గంటల నుంచే పట్టబద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రంలో బారులు తీరారు. తహసీల్దార్ ఎం.శ్రీనివాస్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఐ ఏ రాజువర్మ నేతృత్వంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలలో ఐదు బూత్‌లలో పట్టాభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఐదు పోలింగ్ కేంద్రాల్లో 68.8 శాతం పోలింగ్ నమోదు అయ్యిన్నట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు ఎటువంటి అవాంచనీ సంఘటనలు జరుగుకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌ల వద్ద సరళిని భద్రాచలం ఆర్డీఓ దామోదరావు పరిశీలించారు.

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో 1010 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా వారిలో 696 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 390మంది పురుషులు, 306 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను మండల అధికారయంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రం దగ్గర సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ కేశవరావు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

పినపాక నియోజకవర్గంలో..

బూర్గంపాడు: ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రులఎమ్మెల్సీ ఉప ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆదివారం జరిగిన ఈ ఎన్నికలలో బూర్గంపాడు మండలంలోని 2078 ఓట్లకు గాను 1447 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బూర్గంపాడులో జరుగుతున్న పోలింగ్ తీరును పరిశీలించి బీఆర్‌ఎస్ నాయకులతో మాట్లాడారు.

అశ్వాపురం: మండలంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 74.70 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో రెండు పోలింగ్ కేంద్రాల్లో 1,269 మంది ఓటర్లకు 948 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

కరకగూడెం: ఉమ్మడి మండలాలైనా పినపాక, కరకగూడెంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. కరకగూడెం మండలంలో 598 మంది గాను 452 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 75.58శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ నాగ ప్రసాద్ తెలిపారు. అలాగే పినపాకలో 828 మందికి గాను 647 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 79 శాతం పోలింగ్ నమోదైందని తహసీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతరావు కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో లైన్లో నిల్చొని ఓటేశారు. కాగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా రెండు మండలాల ఎస్సైలు వెంకటప్పయ్య, రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.


చర్లలోని పోలింగ్ కేంద్రం వద్ద వేచి ఉన్న ఓటర్లు



భద్రాచలంటౌన్: పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో పట్టభద్రులు



అశ్వాపురం పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీఐ అశోక్‌రెడ్డి


కరకగూడెం: సిరాచుక్క చూపుతున్న పట్టభద్రులు, ఉద్యోగులు


దమ్మపేటలో పోలింగ్ సమయం ముగిశాక గేట్లు మూసి, తాళం వేసిన పోలీసులు, సిబ్బంది

సమగ్ర విచారణ జరిపించాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులోని మారుతి పారమెడికల్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థి కారుణ్య అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి మునిగెల శివ ప్రశాంత్ మాట్లాడుతూ.. అప్పటి వరకు కళాశాల వద్ద ఆందోళన చేసిన కారుణ్య కుటుంబసభ్యులు ఆ తరువాత జరిగిన పరిణామాలతో కాలేజీ యాజమాన్యానికి తమ కూతురి మరణానికి సంబంధం లేదని ఎందుకు ప్రకటన ఇచ్చారనేది విచారణ జరిపించాలన్నారు. పోలీసు వారు పూర్తి స్థాయిలో విచారణ జరిపించి కారుణ్యది హత్యనా.. ఆత్మహత్యనా.. అనేది ప్రజలకి తెలియజేయాలని వారు కోరారు. విద్యార్థి కారుణ్య మృతికి కారణాలపై ఈ నెల 29న విద్యార్థి, ప్రజా, దళిత, గిరిజన, బీసీ సంఘాలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలవాల రాజామాదిగ, ముద్ద పిచ్చయ్య, కొప్పుల తిరుపతి మాదిగ, కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు.

సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఏరియా ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావు ప్రశంసించారు. కాలికి గాయమై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికురాలు చల్లా వెంకట నరసమ్మకి ఎంవీటీసీ అధికారులు, శిక్షణ పొందుతున్న ఉద్యోగులు, సిబ్బంది సోమవారం రూ.5100లను ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తి ఉత్పాదకతల లక్ష్యాలను సాధించేందుకు అంకితభావంతో పని చేస్తూ.. కష్టాల్లో ఉన్న వారికి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీటీసీ అడిషనల్ మేనేజర్ జి.లక్ష్మణ్, శిక్షకులు బి.శంకరయ్య, కె.శ్రీనివాస్, రవిచంద్ర, సిబ్బంది ఎ.అజయ్, బి.స్వరూప, జి.పూర్ణ పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంవీటీసీ మేనేజర్

నిత్యావసరాల పంపిణీ


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

చంద్రుగొండ: మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన నిర్వాసిత కుటుంబం ఎస్‌కె.బడేమియాకు జాయ్‌స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బియ్యంతోపాటు నిత్యవసర సరుకులు అందించారు. ఫౌండేషన్ బాధ్యులు కె.రామకృష్ణ, కె.కృష్ణవేణి, కమిటి సభ్యులు పాస్టర్ ఎస్.లాజరస్, నాగరాజు, పి.మణి పాల్గొన్నారు.

జూన్ 5న శివుడి కల్యాణం

చర్లరూరల్: వచ్చేనెల 5వ తేదీన పాతచర్లలోని ఉమా రామలింగేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు చర్ల మండల సనాతన దేవాలయాల కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది.వైశాఖ మాసం ఎంతో విశిష్టత కలిగినదని, ఈ మాసంలో జూన్ 5న వచ్చే మాసశివరాత్రి మహాపర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో సాయంత్రం 5 గంటలకు కల్యాణం నిర్వహించనున్నామని తెలిపారు.

కళాశాల ప్రతిష్టను కాపాడండి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఓ నర్సింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన నర్సింగ్ విద్యార్థిని అనుమానస్పద మృతి కళాశాల ప్రతిష్టకు బంగం కలిగే విధంగా ఉందని, ఇలా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని సదరు కళాశాలలో విద్యను అభ్యసించి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ ఆస్పత్రులలో ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. దాదాపు 1500 మంది సదరు నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ పూర్తి చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ ఆస్పత్రలతో పాటు విదేశాలలో కూడా ఉద్యోగాలు చేస్తున్నామని వెల్లడించారు. తమలాంటి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన కళాశాల ప్రతిష్టను కాపాడాలని కోరారు. మారుతీ నర్సింగ్ యాజమాన్యం మరో ప్రకటన విడుదల చేయగా.. ఆ ప్రకటనలో నర్సింగ్ కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీలో కళాశాల విద్యను అందిస్తున్నారని, అసత్య ప్రచారాలు మానుకోవాలని మారుతీ నర్సింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ సుబ్బరాజు, వైద్యులు డాక్టర్ కోటిరెడ్డి, ఇతర వైద్యులు కోరారు.

జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి


నెహ్రూ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దుమ్ముగూడెం: భారత దేశ మొదటి ప్రధాని, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.అనంతరం మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ.. భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ ఎనలేని సేవలను స్మరించుకుంటూ అత్యధికంగా 17 ఏళ్ల ప్రధానిగా సేవలందించారని దేశంలోని అన్ని రంగాల్లో ఆయన పాత్ర ఉందని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, నాయకులు పిలక వెంకటరమణారెడ్డి కుంజా శ్రీను, కెల్లా వేణు,పూజారి సూర్యచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ధి దేవా, గడ్డం బాలాజీ, డింగి సందీప్ రెడ్డి, కెల్లా శేఖర్, లంక రాంప్రసాద్, సిద్ధి ప్రవీణ్, పూజారి రాజేష్, కొలగాని అంజిబాబు, కనుకు గోపాలకృష్ణ, మట్ట నరసింహారావు, పాయం వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.